Crime Mirror QR Code

https://epaper.crimemirror.com/

# క్రైమ్ మిర్రర్®

Voice of Anti Corruption

హైదరాబాద్
7-10-2024
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:12
సంచిక: 332

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

# బిడ్డలకు మూసీ పేరు పెట్టుకునేలా చేస్తాం!: సీఎం రేవంత్

- నదిలో మురికిని పూర్తిగా ప్రక్షాళన చేసి అద్భుతంగా మారుస్తాం: సీఎం రేవంత్
- గోదావరి, సరస్వతి, కృష్ణా.. అన్నట్టుగా మూసీ పేరునూ పిల్లలకు పెట్టుకుంటారు
- ఎవరు అడ్డొచ్చినా మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు ఆగదు
- నిర్వాసితులకు డబుల్ బెడ్రూం ఇళ్లతోపాటు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్న సీఎం
- నాటి ప్రభుత్వం నోటిఫికేషన్లు ఇచ్చి చేతులెత్తేస్తే తాము ఉద్యోగాలిస్తున్నామని వ్యాఖ్య
- తొమ్మిదవ తేదీన టీచర్ నియామక పత్రాలు అందిస్తామని వెల్లడి

హైదరాబాద్: ఎవరు అడ్డొచ్చినా మూసీ రివర్ ఫ్రంట్ పథకం ఆగదని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రకటించారు. మూసీ పరీవాహకం పరిధిలో ఉన్న పది వేల కుటుంబాలకు మురికి జీవితం కాకుండా మంచి జీవితం అందించటం కూడా ఈ ప్రాజెక్టులో భాగమని పేర్కొన్నారు. "మన ఇళ్లలో ఆడబిడ్డలకు గోదావరి, సరస్వతి, నర్మద, కృష్ణా.. ఇలా నదుల పేర్లు పెట్టుకుంటాం. మరి మూసీ కూడా నది పేరే కదా. ఆ పేరు ఎందుకు పెట్టుకోవటం లేదు. మూసీ అనగానే మురికి కూపమన్న భావన రావడమే దీనికి కారణం. అందుకే ఆ మురికిని ప్రక్షాళన చేసి.. నదిని అద్భుతంగా మార్చుతాం. పిల్లలకు మూసీ అన్న పేరు పెట్టుకునేలా చేస్తాం" అని రేవంత్ పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం హైదరాబాద్‌లోని శిల్పకళావేదికలో జరిగిన కార్యక్రమంలో గతంలోనే నోటిఫికేషన్లు జారీ అయిన ఉద్యోగాలకు సంబంధించి ఎంపికైన 1,635 మందికి ఉద్యోగ నియామక పత్రాలను సీఎం రేవంత్ అందించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. వివరాలు రేవంత్ మాటల్లోనే..



"గతంలో ఎన్నో ప్రాజెక్టులకు భూసేకరణ జరిపినప్పుడు లేని ఇబ్బంది మూసీ విషయంలో ఎందుకు? ఆ కుటుంబాలు జీవితాంతం మురికిలోనే ఉండాలా? వారిని బాగు చేసే బాధ్యత ప్రభుత్వంతీసుకుంటుంది. మూసీ నిర్వాసితులకు డబుల్ బెడ్రూమ్ ఇళ్లను అందించటంతోపాటు వారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తాం. మూసీ పరిధిలో 10వేల కుటుంబాలు ఉన్నాయని 33 బృందాలు ఆరునెలల పాటు సర్వే చేసి తేల్చాయి. బఫర్ జోన్‌లో ఉన్న వారిని ఎలా ఆదుకోవాలో ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. ప్రాజెక్టును అడ్డుకోవడం కాదు.. కావాలంటే ప్రభుత్వానికి సలహాలు ఇవ్వాలి. కాళేశ్వరం కోసం లక్ష కోట్లు తగలబెట్టిన వారికి ఇది తెలియదా? ఇటీవల బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ కూడా బీఆర్ఎస్ నేతల తరహాలోనే

2లో



# 'రెవెన్యూ' సేవల్లో తేడా కనపడాలి

::: పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

- సామాన్యులతో స్నేహపూర్వకంగా వ్యవహరించాలి..
- దేశానికే రోల్‌మోడల్‌గా కొత్త రెవెన్యూ చట్టం తెస్తున్నాం
- డిప్యూటీ కలెక్టర్లతో ముఖాముఖిలో రెవెన్యూ మంత్రి పొంగులేటి

హైదరాబాద్: 'ప్రభుత్వానికి కళ్లు, చెవులు మీరే. మీరు బాగా పనిచేస్తే ప్రజలకు మేలు జరగడమే కాదు.. ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంది. సామాన్యులతో స్నేహపూర్వకంగా వ్యవహరించాలి. గతానికి, ప్రస్తుతానికి తేడా కనపడాలి'అని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి రెవెన్యూ ఉద్యోగులకు దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలోని 272 మంది స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్లు, డిప్యూటీ కలెక్టర్లతో మంత్రి పొంగులేటి ఆదివారం హైదరాబాద్‌లోని ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీలో ముఖా ముఖి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పదేళ్లుగా రాష్ట్ర ప్రజలు, రైతులు ఎదుర్కొంటున్న రెవెన్యూ సమస్యల నుంచి విముక్తి కలిగించేలా దేశానికే రోల్‌మోడల్‌గా ఉండే కొత్త రెవెన్యూ చట్టాన్ని

(మిగతా 2వ పేజీలో)



# రుణమాఫీపై దేశాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారు

- మోసపూరిత వైఖరిని అంతటా ప్రచారం చేస్తున్నారు
- రూ.2 లక్షల రుణమాఫీపై సీఎం రేవంత్‌కు హరీశ్‌రావు లేఖ
- 50 శాతం మంది రైతులకు కూడా మాఫీ కాలేదు
- 30 రకాల షరతులు పెట్టి రైతులను అనర్హులుగా చేశారు

హైదరాబాద్: రుణమాఫీ విషయంలో తెలంగాణ రైతులతోపాటు మొత్తం దేశాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తప్పుదారి పట్టిస్తున్నారని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ.2 లక్షల పంట రుణాలను విజయవంతంగా మాఫీ చేసినట్టు మోసపూరిత వైఖరిని దేశవ్యాప్తంగా ప్రచారం చేసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. రుణమాఫీ విషయంలో సీఎం రేవంత్‌రెడ్డి వైఖరిని ఎండగడుతూ హరీశ్‌రావు ఆదివారం

(మిగతా 2వ పేజీలో)

# ఉద్యోగ భద్రత కల్పించండి

డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌కు ఆర్‌డబ్ల్యూఎస్ ల్యాబ్ ఉద్యోగుల విజ్ఞప్తి



అమరావతి, అక్టోబరు 6 : తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఇంటర్నల్ వాటర్ క్వాలిటీ మానిటరింగ్ లేబొరేటరీ కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం ప్రతినిధులు డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌కు విజ్ఞప్తి చేశారు. రాజకీయ ఒత్తిళతో తమను ఉద్యోగాల నుంచి తొలగిస్తున్నారని, 3నెలలుగా జీతాలు ఇవ్వడం లేదని మొర పెట్టుకున్నారు. వారు డిప్యూటీ సీఎంను ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసి పిర్యాదు చేశారు. ఆర్‌డబ్ల్యూఎస్ ల్యాబ్ ఉద్యోగుల సమస్య పరిష్కరిస్తామని, పెండింగ్ వేతనాలు విడుదలయ్యేలా అధికారులకు ఆదేశాలు జారీచేస్తామని పవన్ హామీ ఇచ్చారు. కాగా, కడప జిల్లా కమలాపురం ల్యాబ్‌లో గత పదేళ్లుగా హెల్పర్‌గా పనిచేస్తున్న తనను మూడు నెలల కిందట విధుల నుంచి తొలగించారని బి.సుజన కుమారి అనే దివ్యాంగురాలు డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకొచ్చారు. తనకు పుట్టుకతోనే ఒక కిడ్నీ లేదని, బరువులు ఎత్తే పనులు చేయలేనని తెలిపారు. ఏ ఆధారం లేని తనకు తిరిగి ఉద్యోగం ఇప్పించి ఆదుకోవాలని సుజన కోరారు. ఈ విషయంపై అధికారులతో మాట్లాడతానని పవన్‌కల్యాణ్ తెలిపారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ వెంట జనసేన ఎమ్మెల్సీ పి.హరిప్రసాద్, పార్టీ కార్యక్రమాల నిర్వహణ కమిటీ కన్వీనర్ కె.శివశ్రీనివాస్ ఉన్నారు.



# నేడు ప్రధానితో సీఎం భేటీ

- రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో కూడా
- రేపు అమిత్‌షా, నిర్మల, గడ్కరీతో..
- రైల్వే జోన్, విశాఖ ఉక్కు,
- వరద సాయంపై చర్చ
- రాజధాని, పోలవరానికి నిధులపైనా..

అమరావతి, అక్టోబరు 6 : ముఖ్యమంత్రి చంద్రబాబు సోమ, మంగళవారాల్లో ఢిల్లీలో పర్యటించనున్నారు. రాజధాని అమరావతి, పోలవరం ప్రాజెక్టు, విశాఖ రైల్వే జోన్, విశాఖ స్టీల్‌ప్లాంటు, వరద సాయం తదితర అంశాలే ప్రధాన ఎజెండాగా ప్రధాని మోదీని, పలువురు కేంద్ర మంత్రులను కలుస్తారు. సోమవారం మధ్యాహ్నం ఒంటిగంటకు

(మిగతా 2వ పేజీలో)

# చెన్నై మెరీనా బీచ్‌లో విషాదం

- చెన్నై ఎయిర్ షోలో అపశ్రుతి.. ఐదుగురు దుర్మరణం
- 100 మంది ఆస్పత్రి పాలు.. ఎండ వేడి, ఉక్కపోతతో సొమ్మసిల్లిన వైనం
- ఆదివారం కావడంతో ఉదయం నుంచే ప్రదర్శనకు పోటెత్తిన జనం
- 15 లక్షల మందికి పైగా రావడంతో జనసంద్రంగా మారిన తీరం



చెన్నై: అసలే ఆదివారం..పైగా బీచ్‌లో మెగా ఎయిర్‌షో..! ఇంకేముంది ఉదయం 8గంటల నుంచే చెన్నై మెరీనా బీచ్‌కు జనం పోటెత్తారు. చెన్నైతోపాటు చుట్టుపక్కల ప్రాంతాల వారూ లక్షలాదిగా తరలిరావడంతో బీచ్‌కు వెళ్లే దారులన్నీ జనంతో కిటకిటలాడాయి. చూస్తుండగానే ఇసుకేసినా రాలనంతగా సుమారు 15లక్షల మంది పోగయ్యారు..! మరోవైపు విపరీతమైన ఎండ.. భరించలేని ఉక్కపోత.. సరిగా ఊపిరి కూడా తీసుకోలేని పరిస్థితి..! ఈ పరిస్థితుల్లో ఎయిర్‌షో ప్రారంభమైన కొద్దిసేపటికే చూస్తుండగానే సుమారు 230 వరకూ సొమ్మసిల్లి పడిపోయారు. దీంతో వైద్య సిబ్బంది కొందరికి అక్కడే చికిత్స అందించారు. సుమారు వంద మందిని మెరుగైన చికిత్స నిమిత్తం అంబులెన్స్‌ల్లో ఓమందూరార్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ క్రమంలో తీవ్ర అస్వస్థతకు గురై ఐదుగురు దుర్మరణం పాలయ్యారు. వంద మంది వరకూ చికిత్స పొందుతున్నారు. ఎయిర్‌షో మధ్యాహ్నామే

(మిగతా 2వ పేజీలో)



# 9న సీఎం చేతుల మీదుగా ఉపాధ్యాయ నియామక పత్రాలు

హైదరాబాద్: ఈనెల 9 తేదీన హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో నూతనంగా ఎంపికైన ఉపాధ్యాయ అభ్యర్థులకు సీఎం ఎ.రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా నియామ క పత్రాలను అందిస్తున్నట్టు రాష్ట్ర ప్రభు త్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి తెలిపారు. 9వ తేదీన సాయంత్రం 4 గంటలకు జరిగే ఈ కార్యక్రమ ఏర్పాట్లపై సంబంధిత కార్యదర్శులు, జిల్లా కలెక్టర్లతో ఆదివారం సీఎస్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు.

మిగతా 2లో

# ఉచిత విద్యుతిస్తే బీజేపీకి ప్రచారం చేస్తా

ప్రధాని నరేంద్ర మోదీకి కేజ్రీవాల్ సవాల్


న్యూఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీకి ఆప్ జాతీయ కన్వీనర్, ఢిల్లీ మాజీ సీఎం కేజ్రీవాల్ సవాల్ విసిరారు.



క్రైమ్ మిర్రర్

తెలంగాణ

2 సోమవారం 7-10-2024



# బిడ్డలకు మూసీ పేరు పెట్టుకునేలా చేస్తాం!: సీఎం రేవంత్



మూసీ ప్రాజెక్టుపై మాట్లాడుతున్నారు. ఆయన అంగీ మార్చినా బీఆర్ఎస్ వాసనను వదిలించుకున్నట్టు లేదు. సబర్మతి తరహాలో మూసీని అభివృద్ధి చేద్దాం. కేంద్రం నుంచి ఓ 20 వేల కోట్లు వచ్చేలా బీజేపీ ఎంపీలు చేయలేరా? పరామర్శల పేరుతో మూసీ పరీవాహక ప్రాంతాలకు వచ్చే కేటీఆర్, హరీశ్‌రావు, ఈటల రాజేందర్‌లను ఓ వారంపాటు అక్కడే ఉంచితే ఆ ప్రాంత జనం కష్టాలేమిటో తెలిసి వస్తాయి.

**గతంలో నోటిఫికేషన్లు ఇచ్చి చేతులెత్తేశారు..**

ఉద్యోగ నోటిఫికేషన్లు ఇచ్చిన నాటి ప్రభుత్వ పెద్దలు.. నియామకాలను పట్టించుకోలేదు. వీటికి సంబంధించిన న్యాయపరమైన చిక్కులను పరిష్కరించటం తమ బాధ్యతగా భావించకపోవటం వల్ల ఏళ్ల తరబడి నియామకాలు పెండింగ్‌లో ఉండిపోయాయి. యువతకు ఉద్యోగాలు రావాలంటే నాటి సీఎం, మంత్రుల కుర్చీల్లో కూర్చున్న వారి ఉద్యోగాలు ఊడాలని విద్యార్థి నిరుద్యోగ జంగ్ సైరన్ కార్యక్రమంలో చెప్పాను. దాన్ని మీరు చేసి చూపించారు. మా కుటుంబ సభ్యుల కళ్లలో ఆనందం చూస్తూ.. మేం సీఎంగా, మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశాం. ప్రభుత్వం ఏర్పడ్డ 90 రోజుల్లోనే 31వేల ఉద్యోగాలు కల్పిస్తూ.. నిరుద్యోగ యువత తల్లిదండ్రుల కళ్లలో ఆనందం చూసేలా నియామక పత్రాలను అందించాం. ఇప్పుడు దసరా ముందు 1,635 మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందించటం ద్వారా వారి కుటుంబాలు మరింత ఆనందంగా పండుగ నిర్వహించుకునేలా చేశాం. మరో 11,063 మందికి ఈ నెల 9వ తేదీన ఎల్బీ స్టేడియంలో జరిగే కార్యక్రమంలో ఉపాధ్యాయ నియామక పత్రాలను అందించబోతున్నాం.

**ఎవరిని ఆదర్శంగా తీసుకుంటారు?**

భాక్రానంగల్ డ్యామ్ నుంచి నాగార్జునసాగర్, శ్రీశైలం వరకు దశాబ్దాలుగా నిలబడి ఉండేలా కట్టిన నాటి ఇంజినీర్లను, హైదరాబాద్ వెలుపల జంట జలాశయాలకు ప్లాన్ చేసిన మోక్షగుండం విశ్వేశ్వరయ్యలను ఆదర్శంగా తీసుకుంటారా? లేక కట్టిన కొన్నేళ్లకే కూలిపోయిన కాళేశ్వరాన్ని నిర్మించిన వారిని ఆదర్శంగా తీసుకుంటారో ఉద్యోగులు, ఇంజనీర్లు నిర్ణయించుకోవాలి. కొత్తగా విధుల్లోకి చేరుతున్న ఇంజనీర్ల చేతుల మీదుగా రీజనల్ రింగురోడ్డు, రేడియల్ రోడ్లు, ఫ్యూచర్ సిటీ, ఫార్మాసిటీ, మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు రూపుదిద్దుకోబోతున్నాయి. చెక్‌డ్యామ్‌లు మొదలు కాళేశ్వరం వరకు గత పదేళ్లలో అప్పటి ప్రభుత్వం చేపట్టిన నిర్మాణాల నాణ్యత డొల్లతనాన్ని చూపిస్తాం రండి.. నాటి మంత్రులకు ఇదే నా సవాల్.

**దసరా ముందు సంతోషం నింపాం: మంత్రి కోమటిరెడ్డి**

మోక్షగుండం విశ్వేశ్వరయ్య లాంటి మహనీయ ఇంజనీర్లు పనిచేసిన ఈ నేలమీద ఇప్పుడు కొందరు ఇంజనీర్లు విచారణకు హాజరుకావాల్సిన పరిస్థితి రావటం బాధగా ఉందని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు. "అధికారులు అందించిన ప్లాన్లను పక్కనపెట్టి తానే పెద్ద ఇంజనీర్ అన్నట్టుగా నాటి సీఎం కేసీఆర్ కట్టిన మూడేళ్లకే కాళేశ్వరం ప్రాజెక్టు దెబ్బతినేలా చేశారు. ఏళ్ల క్రితం ఉద్యోగ నోటిఫికేషన్లు ఇచ్చి, పరీక్షలు నిర్వహించి ఉద్యోగాలు మాత్రం ఇవ్వలేదు. అలా పెండింగు పెట్టిన వాటిని తమ ప్రభుత్వం పరిష్కరించి అభ్యర్థులకు నియామక పత్రాలు ఇవ్వటం ద్వారా దసరా ముందు వారి ఇళ్లలో సంతోషాన్ని నింపుతోంది. కొత్తగా ఉద్యోగాల్లో చేరుతున్నవారు బాధ్యతగా పనిచేయాలి. నాణ్యతకు ప్రాధాన్యమివ్వాలి. దశాబ్దాలుగా అద్భుత సేవలందిస్తున్న నాగార్జున సాగర్ ప్రాజెక్టును కొత్త ఇంజినీర్లు ఆదర్శంగా తీసుకోవాలి. కట్టిన మూడేళ్లకే కుంగిన కాళేశ్వరం ప్రాజెక్టును కాదు" అని మంత్రి చెప్పారు. ఈ కార్యక్రమంలో మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వర్‌రావు, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, ప్రభుత్వ ముఖ్య సలహాదారు కె.కేశవరావు, నేతలు కోదండరెడ్డి, పట్నం మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 'రెవెన్యూ' సేవల్లో తేడా కనపడాలి



త్వరలో తీసుకొస్తామని తెలిపారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకొనేలా రెవెన్యూ వ్యవస్థను ప్రక్షాళన చేస్తామన్నారు. వ్యవస్థలో ఒకరిద్దరి తప్పుల కారణంగా అందరికీ చెడ్డపేరు వస్తోందని, అలాంటి పరిస్థితులు తలెత్తకుండా జాగ్రత్తగా పనిచేయాలని, స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్లు, డిప్యూటీ కలెక్టర్లు వేసే ప్రతి అడుగు రెవెన్యూ వ్యవస్థకు వన్నె తెచ్చేలా ఉండాలన్నారు. రెవెన్యూ సేవల్లో అంతరాయాన్ని నివారించేలా నల్లగొండ జిల్లా తిరుమలగిరి, రంగారెడ్డి జిల్లా యాచారం మండలాల్లో పైలట్ ప్రాజెక్టు చేపట్టామని.. ఈ క్రమంలో ఎదురైన అనుభవాలను పరిగణనలోకి తీసుకొని కొత్త ఆర్‌వోఆర్ చట్టాన్ని రూపొందించే ప్రక్రియ తుదిదశకు చేరుకుందని వివరించారు. కొత్త చట్టం వచ్చేలోగానే ప్రతి గ్రామానికి ఒక రెవెన్యూ అధికారిని నియమిస్తామన్నారు.

**3 నెలలకోసారి లీగల్ సమావేశాలు..**

ప్రభుత్వ భూముల పరిరక్షణలో రెవెన్యూ యంత్రాంగం రాజీపడవద్దని మంత్రి పొంగులేటి సూచించారు. భూముల పరిరక్షణ కోసం మూడు నెలలకోసారి రాష్ట్ర స్థాయిలో, జిల్లా స్థాయిలో లీగల్ టీంలతో సమావేశం నిర్వహిస్తామని చెప్పారు. భవిష్యత్తులో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా.. రెవెన్యూ మంత్రిగా ఎవరున్నా భూముల రికార్డులను టాంపరింగ్ చేసేందుకు వీల్లేకుండా రెవెన్యూ రికార్డుల డిజిటైజేషన్ ప్రక్రియను యుద్ధప్రాతిపదికన చేపడతామని తెలిపారు. రెవెన్యూ కార్యాలయాలకు సొంత భవనాలు లేకపోయినా పట్టించుకోని గత ప్రభుత్వం.. అప్పు చేసి మరీ ఉన్న సచివాలయాన్ని కూలగొట్టి కొత్తది కట్టిందని విమర్శించారు. కొన్ని జిల్లాల్లో కలెక్టరేట్‌లు ఉన్నా కొత్తవి నిర్మించిందని.. తానైతే అలాంటి పనులు చేయబోనని పొంగులేటి స్పష్టం చేశారు.

**అందరికీ శిక్షణ తప్పనిసరి..**

రెవెన్యూ శాఖలో ఉద్యోగంలో చేరిన వారితోపాటు సర్వీసులో ఉన్న వారికి కూడా శిక్షణ తప్పనిసరి చేస్తామని.. ఇందుకోసం రెవెన్యూ అకాడమీని ఏర్పాటు చేస్తామని మంత్రి పొంగులేటి తెలిపారు. రెవెన్యూ ఉద్యోగుల జాబ్ చార్ట్ నిర్ధారణకు కమిటీని ఏర్పాటు చేసి ఇతర రాష్ట్రాల్లోని ఉత్తమ విధానాలను అధ్యయనం చేసి జాబ్ చార్ట్ రూపొందిస్తామన్నారు.

**ఆర్థికేతర అంశాలకు తక్షణమే పరిష్కారం**

రెవెన్యూ ఉద్యోగుల సమస్యల్లో ఆర్థికేతర అంశాలను తక్షణమే పరిష్కరిస్తామని మంత్రి పొంగులేటి హామీ ఇచ్చారు. 33 జిల్లాల్లో సెలక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ పోస్టులను ఏర్పాటు చేస్తామని, స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ల కేడర్ స్ట్రెంగ్త్ పెంచుతామని, 17 మంది రెవెన్యూ అధికారులకు ఐఏఎస్ హోదా కల్పించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్నికల సమయంలో బదిలీ అయిన తహసీల్దార్లను పూర్వ జిల్లాలకు పంపడంపై దసరాలోపే నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ఈ సమావేశంలో రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిత్తల్, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, తెలంగాణ స్టేట్ సివిల్ సర్వీసెస్ డిప్యూటీ కలెక్టర్ల అసోసియేషన్ అధ్యక్షుడు కె. చంద్రమోహన్, ప్రధాన కార్యదర్శి డి. శ్రీనివాస్‌రెడ్డి, కోశాధికారి భాస్కరరావు, డిప్యూటీ కలెక్టర్ల అసోసియేషన్ అధ్యక్షుడు వి. లచ్చిరెడ్డి, ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ, ట్రెసా రాష్ట్ర అధ్యక్షుడు వంగ రవీందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కె. గౌతమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీపై దేశాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారు

బహిరంగలేఖ రాశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను తప్పుదారి పట్టించే విధానాలను అనుసరిస్తోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ మోసపూరిత వైఖరిని దేశ ప్రజల దృష్టికి తెచ్చేందుకు లేఖ రాస్తున్నట్టు పేర్కొన్నారు.

**లేఖలో ఏముందంటే....**

'రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే 2023 డిసెంబర్ 9న రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని రాహుల్ హామీ ఇచ్చారు. హామీని నిలబెట్టుకోని కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల సమయంలో రుణమాఫీ గడువును ఈ ఏడాది ఆగస్టు 15 వరకు పెంచింది. కానీ రూ.2 లక్షల రుణమాఫీ పూర్తిగా జరిగిందని సీఎం రేవంత్ చేసిన ప్రకటన పూర్తి అబద్ధమని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సమాచారాన్ని బట్టి తెలుస్తోంది. రూ.లక్ష లోపు రుణం 2.99 లక్షల మందికి, రూ.లక్షన్నర లోపు 1.30లక్షల మందికి, రూ.2లక్షల వరకు 65,231 మందికి మాత్రమే మాఫీ అయ్యింది. ఎస్‌బీఐ సమాచారం ప్రకారం 50 శాతం మంది రైతులకు కూడా రుణమాఫీ జరగలేదు. ఇతర బ్యాంకుల్లోనూ ఇదే పరిస్థితి.

**రూ.2లక్షలకు పైబడి చెల్లించినా...**

రూ.2 లక్షలకు పైగా రుణం ఉంటే రైతులు పైబడిన మొత్తాన్ని చెల్లిస్తే రూ.2 లక్షలు ప్రభుత్వం మాఫీ చేస్తుందని హామీ ఇచ్చింది. రైతులు ఈ మొత్తాన్ని చెల్లించినా రుణమాఫీ జరగలేదని ఎస్‌బీఐ స్పష్టం చేసింది. మరోవైపు చాలా మంది రైతులు సీఎం మాటను నమ్మి పంట రుణమాఫీకి అర్హత కోసం ప్రైవేట్ రుణాలు అధిక వడ్డీకి తీసుకున్నారు. అయితే రుణమాఫీకి ప్రభుత్వం 31 రకాల షరతులు పెట్టి రైతులను అనర్హులుగా చేశారు. బీఆర్ఎస్ పాలనలో రైతుబంధు ద్వారా రూ.72వేల కోట్లు ఇచ్చాం. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటి దసరా ఇది. ఈ ఖరీఫ్ పంటకు సంబంధించిన పంట పెట్టుబడి సాయం ఇప్పటికీ ఇవ్వలేదు'అని హరీశ్‌రావు తన లేఖలో పేర్కొన్నారు. సమాచార హక్కు చట్టం కింద ఎస్‌బీఐ ఇచ్చిన వివరాలు, రూ.2 లక్షలకు మించిన రుణాన్ని చెల్లించిన రైతుల బ్యాంకు రశీదులను లేఖకు జత చేశారు.

**కాంగ్రెస్ మోసాలను అలయ్ బలయ్‌లో చర్చించండి**

దసరాకు గ్రామాలకు వస్తున్న కుటుంబసభ్యులు, స్నేహితులతో అలయ్ బలయ్ తీసుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాల గురించి చర్చించాలని హరీశ్‌రావు పిలుపునిచ్చారు. ఈ మేరకు హరీశ్‌రావు ఒక ప్రకటన విడుదల చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమలును పక్కన పెట్టడంతోపాటు వృద్ధులకు ఆసరా పెన్షన్ కూడా పెంచలేదన్నారు. రుణమాఫీ, రైతు భరోసా వంటి పథకాల అమలు నిలిచిపోయిందని, ధాన్యం బోనస్ బోగస్‌గా మారిందని చెప్పారు. ఏటా రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు, నిరుద్యోగ భృతికి అతీగతీ లేదన్నారు.

# ఉచిత విద్యుతిస్తే బీజేపీకి ప్రచారం చేస్తా

దేశంలోని 22 బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ప్రజలకు ఉచితంగా విద్యుత్ ఇస్తే ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి ప్రచారం చేస్తానన్నారు. పదేళ్లలో ఒక్క మంచి పని కూడా చేయని మోదీ రిటైర్మెంట్‌కు ముందు కనీసం ఈ ఒక్క మంచి పనైనా చేయాలని సూచించారు. ఆదివారం ఢిల్లీలోని ఛత్రసాల్ స్టేడియంలో జరిగిన ఆప్ బహిరంగ సభలో బీజేపీపై కేజ్రీవాల్ విరుచుకుపడ్డారు. "వచ్చే ఏడాది సెప్టెంబర్ 17కు మోదీకి 75ఏళ్లు వస్తాయి. రిటైరవుతారు. ప్రధానిగా ఆయనకు మరో ఏడాది సమయమే ఉంది. ఈలోగా ఢిల్లీ ప్రభుత్వం మాదిరిగా బీజేపీ పాలిత రాష్ట్రాలన్నింట్లోనూవిద్యుత్తు ఉచితంగా ఇవ్వండి. బడులు, ఆసుపత్రులు బాగు చేయండి. ఫిబ్రవరిలో ఢిల్లీ ఎన్నికల్లోపు ఆ పని చేసి చూపిస్తే ఢిల్లీ ఎన్నికల్లో మోదీకి ప్రచారం చేస్తా" అన్నారు. "డబుల్ ఇంజిన్ ప్రభుత్వమటే 'డబుల్ దోపిడీ, నిరుద్యోగం, అధిక ధరలు'. హరియాణాలో బీజేపీ డబుల్ ఇంజిన్ సర్కార్ దిగిపోనుంది. జార?ండ్, మహారాష్ట్రల్లోనూ ఆ పార్టీ ప్రభుత్వాలు పోతాయి" అన్నారు. తన జేబులో ఆరు స్వీట్లున్న ప్యాకెట్ ఉందని కేజ్రీవాల్ అన్నారు. "ఉచిత విద్యుత్, నీరు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, వృద్ధులకు తీర్థయాత్ర, ఆరోగ్య వసతులు, విద్య... ఇవే ఆ ఆరు స్వీట్లు" అని చెప్పారు. ఢిల్లీలో పొరపాటున బీజేపీకి ఓటేస్తే ఆ ఆరు స్వీట్లు ప్రజలకు అందకుండా పోతాయన్నారు.

# 9న సీఎం చేతుల మీదుగా ఉపాధ్యాయ నియామక పత్రాలు



ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ, దాదాపు పదివేలకు పైగా ఉపాధ్యాయ అభ్యర్థులకు ఈ నియామక పత్రాలను జారీచేస్తున్నట్టు తెలిపారు. ఎంపికైన ఉపాధ్యాయ అభ్యర్థులకు సంబంధించి సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ప్రక్రియను సంబంధిత జిల్లా కలెక్టర్లు పూర్తి చేశారని, సోమవారం సాయంత్రంలోగా తుది జాబితాను పాఠశాల విద్యా కమిషనర్ సంబంధిత జిల్లా కలెక్టర్లకు అందజేస్తారని తెలిపారు. ఎంపికైన ఉపాధ్యాయ అభ్యర్థులందరూ తొమ్మిదవ తేదీన మధ్యాహ్నం రెండు గంటలలోపే ఎల్.బి.స్టేడియానికి చేరేలా తగు ప్రణాళిక రూపొందించుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు. వారిని హైదరాబాద్‌కు చేరవేయడానికి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయడంతో పాటు ప్రతి బస్సులో ఒక పోలీస్ కానిస్టేబుల్, సమన్వయ అధికారిని నియమించాలని సూచించారు.

## నేడు ప్రధానితో సీఎం భేటీ

హైదరాబాద్ బేగంపేట ఎయిర్‌పోర్టు నుంచి విమానంలో హస్తినకు బయల్దేరతారు. సాయంత్రం 4.30 గంటలకు ప్రధానితో సమావేశమవుతారు. ఆ తర్వాత రైల్వే, సమాచార ప్రసార శాఖల మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను కలుస్తారు. మంగళవారం కేంద్ర హోం మంత్రి అమిత్‌షా, రోడ్డురవాణా మంత్రి నితిన్ గడ్కరీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌లతో భేటీ అవుతారు. బుడమేరు సహా రాష్ట్రంలో వరదలపై కేంద్రానికి నివేదిక సమర్పించిన తర్వాత తొలిసారి ప్రధానిని చంద్రబాబు కలవనున్నారు. రైల్వే జోన్ ఏర్పాటు, విశాఖ ఉక్కును స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియాలో విలీనం చేయడం, వరద సహాయ నిధులు, అమరావతికి ప్రపంచ బ్యాంకు నిధుల విడుదలకు ఎలాంటి ఆటంకాలూ లేకుండా చూడడం, పోలవరం నిర్మాణానికి ముందస్తు నిధులపై కూడా చర్చించనున్నారు.

## చెన్నై మెరీనా బీచ్‌లో విషాదం

ముగిసినప్పటికీ.. జనం లక్షలాదిగా తరలిరావడంతో ట్రాఫిక్ సాయంత్రం వరకూ కొనసాగింది. సొమ్మసిల్లి పడిపోయినవారిని అంబులెన్సుల్లో ఆస్పత్రికి తరలించడం కష్టంగా మారింది. బీచ్ సమీపంలోని లైట్‌హౌస్ మెట్రో స్టేషన్, వెళచ్చేరి వద్ద ఉన్న ఎంఆర్‌టీఎస్ రైల్వేస్టేషన్లు జనంతో కిక్కిరిసిపోయాయి. కాగా, అంతకుముందు మీడియాలో మెరీనా బీచ్ వద్ద తొక్కిలాట జరిగినట్టు వదంతులు వ్యాపించడంతో ఒకింత ఆందోళన నెలకొంది. ఎయిర్‌షోకు లక్షలాదిమంది వస్తారని తెలిసినా... డీఎంకే ప్రభుత్వం తగిన వసతులు కల్పించకపోవడం వల్లే ఐదుగురు ప్రాణాలు కోల్పోయారని అన్నాడీఎంకే నేత, మాజీ మంత్రి డి. జయకుమార్ ఆరోపించారు. వారి మృతికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు.

**కన్నులపండువగా ఎయిర్ షో**

భారత వైమానిక దళం 93వ ఏట అడుగిడిన సందర్భంగా చెన్నై మెరీనా తీరంలో ఆదివారం నిర్వహించిన విన్యాసాలు కన్నుల పండుగలా సాగాయి. ఈ ప్రదర్శనను వీక్షించేందుకు సుమారు 15 లక్షల మందికిపైగా తరలివచ్చారు. దీంతో ఇదొక ప్రపంచ రికార్డుగా 'లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్'లో స్థానం సంపాదించుకుంది. ఆదివారం 11 గంటలకు ప్రారంభమైన ఈ విన్యాసాలు రెండు గంటలపాటు చూపరులను కట్టిపడేశాయి. తొలుత ఎం17 రకానికి చెందిన రెండు హెలికాప్టర్లు మెరుపువేగంతో ఆకాశంలో చక్కర్లు కొట్టాయి. ఆ తర్వాత ఆకాశ్‌గంగా బృందం సభ్యులు ఉగ్రవాదుల నుంచి బందీలను విడిపించే విన్యాసాన్ని ప్రదర్శించారు. ఆరుగురు వీరులు పారాచూట్ల సాయంతో 2వేల అడుగుల ఎత్తు నుంచి జాతీయ పతకాన్ని చేతపట్టుకుని కిందకు దూకడం విస్మయపరచింది. రఫేల్, హార్వర్డ్, తేజస్, మిగ్ రకం యుద్ధ విమానాలతో చేసిన విన్యాసాలు అబ్బురపరిచాయి. త్వరలో వైమానిక దళంలో చేరనున్న హెచ్‌టీటీ 40 రకం విమానం చేసిన విన్యాసం కూడా చూపరులను మైమరపించింది. ఈ విన్యాసాలను తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్, ఆయన సతీమణి దుర్గా స్టాలిన్, ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్, వైమానిక దళం ఉన్నతాధికారి చీఫ్ మార్షల్ ఏపీ సింగ్ ప్రత్యేక వేదికపై నుంచి తిలకించారు.



## మహిళా సర్పంచ్‌ను తొలగించడం చిన్న విషయం కాదు: సుప్రీం కోర్టు

న్యూఢిల్లీ, అక్టోబరు 6: ప్రజలు ఎన్నుకున్న ఓ మహిళా సర్పంచ్‌ను తొలగించడం సాధారణ విషయం కాదని సుప్రీం కోర్టు పేర్కొంది. ఆమెపై అనర్హతను కొట్టివేస్తూ, సదరు మహిళ సర్పంచ్‌గా కొనసాగేలా ఆదేశాలిచ్చింది. మహారాష్ట్రలోని జల్గావ్ జిల్లాలోని విచ్‌ఖేడా గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా మనీశ్ రవీంద్ర పంపాటిల్ అనే మహిళ సేవలందిస్తున్నారు. ఆమె తన అత్తతో కలిసి ప్రభుత్వ భూమిలో కట్టిన ఇంట్లో నివాసం ఉంటోందని కొందరు గ్రామస్థులు ఫిర్యాదు చేశారు. దాంతో ఆమెను సర్పంచ్‌గా తొలగిస్తూ కలెక్టర్ ఉత్తర్వులిచ్చారు. తనపై వచ్చిన ఆరోపణలను పంపాటిల్ ఖండించారు. తాను తన భర్త పిల్లలతో కలిసి అద్దె ఇంటో ఉంటున్నాని వెల్లడించారు. దీనిపై ఆ మహిళా సర్పంచ్ రిట్ పిటిషన్ వేయగా బాంబే హైకోర్టు కొట్టివేసింది. దాంతో ఆమె సుప్రీం కోర్టును ఆశ్రయించారు. ఓ మహిళ సర్పంచ్‌గా ఎన్నికవ్వడాన్ని ఆ గ్రామస్థులు కొంతమంది జీర్ణించుకోలేకపోయారని విచారణ సందర్భంగా ధర్మాసనం వ్యాఖ్యానించింది.

## డిజిటల్ అరెస్టు ఉత్తదే!

**వీడియో కాల్‌తో సీబీఐ, ఈడీ, పోలీసులు అరెస్టు చేయరు**

**ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ స్పష్టం**

న్యూఢిల్లీ, అక్టోబరు 6 : సీబీఐ, పోలీసులు, కస్టమ్స్ విభాగం, ఈడీ లేదా జడ్జిలు వీడియో కాల్ ద్వారా ఎవరినీ అరెస్టు చేయరని భారత సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ స్పష్టం చేసింది. డిజిటల్ అరెస్టు పేరిట దేశంలో పెరిగిపోతోన్న మోసాలను దృష్టిలో ఉంచుకుని ఈమేరకు ప్రజలను అప్రమత్తం చేస్తూ శనివారం వివరణ జారీ చేసింది. డిజిటల్ అరెస్టు అనేది మోసం అని తెలిపింది. వాట్సాప్, స్కైప్ వంటి వీడియో కాల్ ప్లాట్‌ఫామ్‌లను ఉపయోగించుకుని ఈ మోసాలకు పాల్పడుతున్నట్లు తెలిపింది. వీటిపై ప్రజలు సెంట్రల్ హెల్ప్‌లైన్ నెంబర్ 1930కి లేదా www.cyber-crime.gov.in వెబ్‌సైట్ ద్వారా ఫిర్యాదు చేయాలని సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ తెలియజేసింది. మోసగాళ్లు బాధితులకు ఎస్ఎమ్మెఎస్ పంపడం లేదా వీడియో కాల్ చేయడం ద్వారా తాము ఫలానా ప్రభుత్వ ఏజెన్సీ అధికారులమని నమ్మిస్తున్నారు. తర్వాత ఆ వ్యక్తి లేదా అతని కుటుంబసభ్యులను డ్రగ్స్ లేదా మనీ లాండరింగ్ వంటి నేరాల్లో పట్టుకున్నట్లు చెప్పి డిజిటల్ అరెస్టు చేస్తున్నట్లు చెబుతున్నారు. ఈ సమస్య నుంచి బయటపడాలంటే ఆన్‌లైన్‌లో డబ్బు పంపించమని కోరుతున్నారు.

# బెల్ట్ షాప్ నిర్వహించిన వారిపై కఠిన చర్యలు

## నాంపల్లి లో ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



**క్రైమ్ మిర్రర్, నాంపల్లి:** మునుగోడు నియోజకవర్గం పర్యటనలో భాగంగా ఆదివారం నాంపల్లి మండలంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో మండల పరిధిలోని భూ సమస్యలను వ్యక్తిగత సమస్యలను ఆయా గ్రామాల కార్యకర్తల ద్వారా అడిగి తెలుసుకొని వాటికి తగిన పరిష్కారాలను ఆయా శాఖల ద్వారా వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. త్వరలోనే నియోజకవర్గం లోని మండలాలలో మండల స్థాయి అధికారులతో ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసి సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరిస్తామని, మండలాభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. ముఖ్యంగా గ్రామాలలో బెల్ట్ షాపులను పూర్తి స్థాయిలో నిషేధించుటకు ప్రతి ఒక్కరూ కృషి6 చేయాలని అన్నారు. ఇప్పటివరకు మండల స్థాయిలో ఎంతమందిపై బెల్ట్ షాపులు అమ్మినవారిపై ఎన్ని కేసులను నమోదు చేశారని ప్రస్తుత పరిస్థితి ఏ విధంగా ఉందని స్థానిక ఎస్సైని అడిగి తెలుసుకున్నారు ఇకపై ఎవరైనా బెల్ట్ షాపులు నిర్వహించిన కఠిన చర్యలు తీసుకోమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కత్తి రవీందర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు మారగోని రవి, నాంపల్లి మాజీ జడ్ పి టి సి ఎలుగోటి వెంకటేశ్వర రెడ్డి, మాజీ ఎంపీపీ సీనియర్ నాయకులు పూల వెంకటయ్య, జిల్లా సీనియర్ నాయకులు రఘుపతి రెడ్డి పెద్దిరెడ్డి సంజీవరెడ్డి మాజీ సర్పంచులు ఎంపీటీసీలు తదితర ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మునుగోడు నియోజకవర్గం పర్యటనలో భాగంగా ఆదివారం నాంపల్లి మండలంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో మండల పరిధిలోని భూ సమస్యలను వ్యక్తిగత సమస్యలను ఆయా గ్రామాల కార్యకర్తల ద్వారా అడిగి తెలుసుకొని వాటికి తగిన పరిష్కారాలను ఆయా శాఖల ద్వారా వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. త్వరలోనే నియోజకవర్గం లోని మండలాలలో మండల స్థాయి అధికారులతో ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసి సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించుటకు మండలాభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ముఖ్యంగా గ్రామాలలో బెల్ట్ షాపులను పూర్తి స్థాయిలో నిషేధించుటకు ప్రతి ఒక్కరూ కృషి6 చేయాలని అన్నారు. ఇప్పటివరకు మండల స్థాయిలో ఎంతమందిపై బెల్ట్ షాపులు అమ్మినవారిపై ఎన్ని కేసులను నమోదు చేశారని ప్రస్తుత పరిస్థితి ఏ విధంగా ఉందని స్థానిక ఎస్సైని అడిగి తెలుసుకున్నారు ఇకపై ఎవరైనా బెల్ట్ షాపులు నిర్వహించిన కఠిన చర్యలు తీసుకోమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కత్తి రవీందర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు మారగోని రవి, నాంపల్లి మాజీ జడ్ పి టి సి ఎలుగోటి వెంకటేశ్వర రెడ్డి, మాజీ ఎంపీపీ సీనియర్ నాయకులు పూల వెంకటయ్య, జిల్లా సీనియర్ నాయకులు రఘుపతి రెడ్డి పెద్దిరెడ్డి సంజీవరెడ్డి మాజీ సర్పంచులు ఎంపీటీసీలు తదితర ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మునుగోడును మున్సిపాలిటీగా చేస్తా: ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

## భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకొని అన్ని రంగాల్లో అభివృద్ధి

మునుగోడు క్రైమ్ మిర్రర్ : మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మునుగోడు నియోజకవర్గ కేంద్రంలో భారీ మార్పులకు శ్రీకారం చుట్టబోతున్నారు.ఆదివారం మండల కేంద్రంలో పలు ప్రదేశాలను ఆయన పరిశీలించారు.ఆర్టీసీ బస్టాండ్ దాని ముందే ఉన్న అంగడి ప్రదేశం, పోలీస్ స్టేషన్ భవనం, మునుగోడు ఎస్సీ బాలుర వసతి గృహ భవనం,ఒకేచోట అన్ని ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూషన్స్ ఉండేలా వాటికి అవసరమయ్యే స్థలం అన్నింటినీ కాలినడకన తిరుగుతూ పరిశీలించారు.అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఒకే ప్రాంగణంలో ఉండే విధంగా మార్పులు చేయాలని, వెజ్ నాన్ వెజ్ ఇంటిగ్రేటెడ్ మార్కెట్ కూడా ఒకే ప్రదేశంలో ఉండాలన్నారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ కార్యాలయాల భవన నిర్మాణాలు జరగాలన్నారు.డిగ్రీ ఇంటర్ పాలిటెక్నిక్ లాంటి కళాశాలలు ఒకే ప్రాంగణంలో ఏర్పాటు చేసుకోవాలని తన ఆలోచనలను మండల నాయకులకు వివరించారు.నియోజకవర్గ కేంద్రంగా ఉన్న మునుగోడు పట్టనాని భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని అన్ని రంగాలలో అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ఎంఎల్ఏ ముందుకు వెళు న్నారు.దాంట్లో భాగంగానే మునుగోడు నియోజకవర్గ కేంద్రాన్ని మున్సిపాలిటీగా చేయడానికి వాటికి కావాల్సిన ప్రపోజల్స్ని తొందరలోనే తెప్పించుకొని ప్రభుత్వం ద్వారా మున్సిపాలిటీ కేంద్రంగా ఏర్పాటు చేస్తానని తెలిపారు..మునుగోడు నియోజకవర్గాన్ని భవిష్యత్తు తరాలకు ఉపయోగపడే విధంగా అభివృద్ధి చేయాలనే తన విజన్ ను మునుగోడు మండల ముఖ్య నాయకులకు వివరించడంతో గౌరవ



శాసనసభ్యుల చిత్తశుద్ధికి మునుగోడు మండల నాయకులు హర్షం వ్యక్తం చేశారు.. ఈ కార్యక్రమములో బిమనపల్లి సైదులు,కర్నాటి స్వామి యాదవ్,నారబోయిన రవి ముదిరాజ్,మిరియాల వెంకటేశ్వర్లు,జాల వెంకన్న,పాల్వాయి చెన్నారెడ్డి, జిట్టగోని యాదయ్య,పందుల నర్సింహ,పాల్వాయి గోవర్దన్ రెడ్డి,పందుల భాస్కర్,,పాల్వాయి జితేందర్ రెడ్డి,ఆరేళ్ల సైదులు,సింగం గిరిధర్,జంగిలి నాగరాజు, బెల్లి పూర్ణాకర్,దుబ్బ ప్రభాకర్,వెంకన్న ,సైదులు,పాల్గొన్నారు.




## వాసవి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యార్థి ఫీజుకు ఆర్థిక సహాయం అందజేత

**గండిపేట్(క్రైం మిర్రర్):** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు తమవంతు సహాయ సహకారాలు అందిస్తు వారిని అన్ని రంగాల్లో ప్రోత్సహిస్తున్నామని వాసవి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వోలం యాదగిరి అన్నారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానికంగా కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో 10వ తరగతి చదువుతున్న జింక రాజ్‌కుమార్‌కు ఫీజు కోసం 10 వేల రూపాయలను ఆర్థిక సహాయం చస్త్రశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు వోలం యాదగిరి మాట్లాడుతూ అందరికి విద్య అనేది అందాలనే ధ్యేయంతో ముందుకు సాగుతున్నామన్నారు. సమాజం బాగుండాలని ప్రతి ఒక్కరు చదువుకోవాలన్నారు. వాసవి విద్య నిధికి రాచర్ల వెంటరామప్రసాద్ ఎప్పుడు సహాయం అందిస్తున్నారని వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎల్లవేళలా సేవ దృక్పదంతో అసోసియేషన్ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## అధికారుల నిర్లక్ష్యంతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు

### అధికారులు పట్టించుకోకపోవడంతో స్వచ్ఛందంగా పనులు చేసుకున్న వైనం

గండిపేట్, (క్రైమ్ మిర్రర్) : అధికారుల నిర్లక్ష్యానికి విసిగిపోయిన ప్రజలు తమ బస్తీల అభివృద్ధి వారే ముందడుగు వేయాల్సిన దుస్థితి మణికొండ మున్సిపాలిటీలో నెలకొందని బీఆర్ ఎస్ పార్టీ నాయకులు సంగం శ్రీకాంత్ అన్నారు. అధికారుల అలసత్వం భరించలేక ప్రజలే నెలల తరబడి వేధిస్తున్న గుంతల సమస్యకు పరిష్కారాన్ని కాలనీవాసులే ప్రత్యామ్నాయాన్ని వెతుక్కున్నారని ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని సుందర్ గార్డెన్స్ గేటు పక్క ఉన్న వీధిలో రోడ్డుపై గుంతలు ఏర్పడి ప్రజలు ప్రయాణాలు సాగించలేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ద్విచక్ర వాహనదారులు, కార్ల వాహన చోదకులు ప్రయాణాలు చేయలేకపోతుండటంతో అధికారులకు ఫిర్యాదులు సైతం చేసినట్లు వివరించారు. అయినా అధికారులు మాత్రం పట్టించుకోకుండా చోద్యం చూస్తున్నారన్నారు. దీంతో ప్రజలు అధికారుల తీరుతో విసిగిపోయి బీఆర్ ఎస్ పార్టీ నాయకులతో కలిసి రోడ్ల పూడిక పనులను స్వయంగా నిర్వహించుకున్నార





## దుర్గామాత ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి...

### రామకృష్ణ సంక్షేమ సంఘం అధ్యక్షులు సురేందర్ రెడ్డి...

**కూకట్‌పల్లి, అక్టోబర్ 06 (క్రైమ్ మిర్రర్):** దుర్గామాత ఆశీస్సులు ప్రజలందరి పై ఉండాలని రామకృష్ణ సంక్షేమ సంఘం అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి అన్నారు. దుర్గ నవరాత్రుల సందర్భంగా ఏఎస్ రాజు నగర్ లో ఏర్పాటైన దుర్గాదేవి నవరాత్రుల సందర్భంగా రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పురందరెడ్డికి ఏ ఎస్ రాజు నగర్ కమిటీ సభ్యులు రాజు, నాయుడు, శాలువతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా పురంధర్ రెడ్డి మాట్లాడుతూ అమ్మవారిని నవరాత్రుల సందర్భంగా దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో డి లక్ష్మి, చంద్రశేఖర్, బ్రహ్మానంద రెడ్డి, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పదంగా వివాహిత మృతి



**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** అనుమానాస్పదంగా వివాహిత మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని పెదనెమిల గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. స్థానికులు పోలీసు వారు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని పెదనెమిల గ్రామానికి చెందిన గడ్డం రామ నర్సమ్మ(40) ఆదివారం కూలి పనికి అదే గ్రామానికి చెందిన కనకం రాజు యొక్క మిరప తోటలో పనికి వెళ్ళింది. మధ్యాహ్నం సమయంలో స్పృహ తప్పిపోయిందని మిరప తోట యజమాని రాజు ఎవరికి సమాచారం ఇవ్వకుండా ఆటోలో నూతనకల్ కు తరలిస్తుండగా చనిపోవడంతో మృతదేహాన్ని మృతురాలు ఇంటికి తీసుకెళ్లారు. పని కోసం వెళ్లిన మహిళ మృతి పై అనుమానం వ్యక్తం చేస్తూ బంధువులు ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తుంగతుర్తికి తరలించి దర్యాప్తు ప్రారంభించినట్లు నూతనకల్ ఎస్సై మహేంద్రనాథ్ తెలిపారు. మృతురాలికి భర్త ఇద్దరు కుమారులు ఉన్నారు.

## ఘనంగా మహా అన్న ప్రసాద వితరణ





**చండూరు క్రైమ్ మిర్రర్:** చండురులోని మర్కోండేయ ఆలయంలో నిర్వయిస్తున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం మహా అన్న ప్రసాద వితరణను ఘనంగా నిర్వయించారు. భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు . ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ శ్రీ రావిరాల నగేష్ మాట్లాడుతూ దేవాలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఎంతో ఆధ్యాత్మికమైన వాతావరణంలో, ప్రశాంతంగా జరుగుతున్నాయన్నారు. ఉత్సవాలకు సహకరింస్తున్నవారందరికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అన్న ప్రసాద వితరణ పోషకులు మంచుకొండ కౌన్సిలర్ కీర్తి సంజయ్, గట్టు రాజశేఖర్, తాడిశెట్టి సంతోష్ కుమార్, మారగోని శేఖర్ ,బుచ్చాల ప్రవీణ్, పన్నాల శ్యామ్ యాదవ్ లతోపాటు, దేవాలయ ట్రస్ట్ చైర్మన్ కోమటి వీరేశం,పద్మశాలి సంఘం గౌరవ అధ్యక్షుడు పులిపాటి ప్రసన్న, అధ్యక్షుడు గుర్రం బిక్షమయ్య మరియు కార్యవర్గ సభ్యులు, చేనేత కార్మిక సంఘం గౌరవ అధ్యక్షుడు తిరందాసు శ్రీను, అధ్యక్షుడు రాపోలు వెంకటేశం,ప్రధానకార్యదర్శి దుస్స గణేష్, మరియు కార్యవర్గ సభ్యులు,గాంధీజీ విద్యాసంస్థలు మరియు గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, మార్కండేయ యువజన సంఘం అధ్యక్షుడు గంజి గంగాధర్, కార్యదర్శి అశోక్, మణికుమార్, కిరణ్, రవి కిషోర్, సిపిఎస్ ఫౌండర్ రాపోలు ప్రభాకర్, గంజి భిక్షం, ఏలె చంద్రశేఖర్,చిట్టిప్రోలు మహేష్, పద్మశాలి సంఘం కార్యవర్గ సభ్యులు కర్నాటి శ్రీనివాసులు,రావిరాలశ్రీను, రావిరాల ఓంకారం, కోమటి ఓంకారం, ఏలె సుధాకర్, గంజి నర్సింహ తదితరులు పాల్గొన్నారు

## ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వేకు నేడే అఖరు

### చండూరు మున్సిపాల్టీ వైస్ చైర్పర్సన్ దోటి సుజాత వెంకటేష్ యాదవ్

**చండూరు, క్రైమ్ మిర్రర్:** పైలట్ ప్రాజెక్టు కింద చండూరు మున్సిపాలిటీలోని 3వ వార్డులో చేపట్టిన ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వేలో ప్రజలందరూ పాల్గొనాలని వైస్ చైర్ పర్సన్ దోటి సుజాత వెంకటేష్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. సోమవారం ఆఖరి తేదీ కావడంతో 3వ వార్డు వారు వేరే ప్రాంతాల్లో ఉంటే వెంటనే వచ్చి సర్వేలో పాల్గొనాలని అన్నారు. 30 రకాల పథకాలకు ఫ్యామిలీ డిజిటల్ కార్డే కీలకం కానుండడంతో నిర్లక్ష్యం చేయొద్దని సూచించారు. సందేహాలు ఉంటే అధికారులను కానీ తమను గానీ సంప్రదించాలని తెలిపారు..



## గాఫ్‌దే చైనా ఓపెన్



బీజింగ్: మహిళల టెన్నిస్‌లో ప్రపంచ ఆరో ర్యాంకర్ కోకో గాఫ్ ఈ ఏడాది చైనా ఓపెన్‌లో విజేతగా నిలిచింది. ఆదివారం బీజింగ్‌లోని డైమండ్ కోర్ట్ వేదికగా జరిగిన మహిళల సింగిల్స్ ఫైనల్స్‌లో గాఫ్.. 6-1, 6-3తో కరోలినా ముచోవా (చెక్ రిపబ్లిక్)ను వరుస సెట్లలో చిత్తు చేసి టైటిల్ కైవసం చేసుకుంది. ఫైనల్‌లో గాఫ్ 6 ఏస్‌లు సంధించగా ముచోవా 2 మాత్రమే కొట్టగలిగింది. ఈ టోర్నీలో నాలుగో సీడ్‌గా బరిలోకి దిగిన గాఫ్.. గత మ్యాచ్‌లకు భిన్నంగా ఆరంభం నుంచే దూకుడుగా ఆడుతూ వరుస సెట్లలో గెలిచి ట్రోఫీని దక్కించుకుంది. తద్వారా 2013 (సెరెనా విలియమ్స్) తర్వాత చైనా ఓపెన్ గెలిచిన రెండో ప్లేయర్‌గా గాఫ్ రికార్డులకెక్కింది. ఈ ఏడాది ఆమెకు ఇది రెండో డబ్ల్యూటీఏ 1000 టైటిల్ కాగా ఓవరాల్‌గా 8వ టైటిల్. ఈ టోర్నీ పురుషుల సింగిల్స్‌లో స్పెయిన్ యువ సంచలనం కార్లోస్ అల్కారజ్ విజేతగా నిలిచిన విషయం తెలిసిందే.



### మహిళల టీ20 ప్రపంచకప్

# భారత్ బోణీ

**పాకిస్థాన్‌పై విజయం**

**మెరిసిన అరుంధతి రెడ్డి, షఫాలీ వర్మ**

**సెమీస్ ఆశలు సజీవం**

**దుబాయ్:** యూఏఈ వేదికగా జరుగుతున్న ఐసీసీ మహిళల టీ20 ప్రపంచకప్‌లో భారత్ గెలుపు బోణీ చేసింది. తొలి మ్యాచ్‌లో న్యూజిలాండ్ చేతిలో ఓడిన టీమ్‌ఇండియా.. ఆదివారం పాకిస్థాన్‌పై 6 వికెట్ల తేడాతో గెలిచి సెమీస్ ఆశలను సజీవంగా ఉంచుకుంది. దుబాయ్ వేదికగా దాయాదితో జరిగిన పోరులో ఆల్‌రౌండ్ ప్రదర్శనతో ఆకట్టుకున్న హర్మన్‌ప్రీత్ కౌర్ సేన.. మొదట పాకిస్థాన్‌ను నిర్ణీత ఓవర్లలో 105/8 పరుగులకే కట్టడి చేసింది.

అరుంధతిరెడ్డి (3/19), స్పిన్నర్ శ్రేయాంక పాటిల్(2/12) పాక్‌ను నిలువరించారు. పాక్ జట్టులో నిదా దర్ (34 బంతుల్లో 28, 1 ఫోర్) ఫర్వాలేదనిపించింది. స్వల్ప ఛేదనే అయినప్పటికీ భారత్ దానిని 18.5 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి పూర్తిచేసింది. ఓపెనర్ షఫాలీ వర్మ (35 బంతుల్లో 32, 3 ఫోర్లు) తన సహజశైలికి భిన్నంగా ఆడగా హర్మన్‌ప్రీత్ (24 బంతుల్లో 29 రిటైర్డ్ హర్ట్, 1 ఫోర్) కెప్టెన్సీ ఇన్నింగ్స్ ఆడింది. అరుంధతికే 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది.

**ఆరంభం నుంచే తడబాటు..**

టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన పాక్ ఆరంభం నుంచే వికెట్లు కోల్పోయింది. భారత బౌలర్ల ధాటికి ఆ జట్టు క్రమం తప్పకుండా వికెట్లు కోల్పోయింది. రేణుకా సింగ్ వేసిన తొలి ఓవర్ ఆఖరి బంతికి ఫెరోజా ఖాతా తెరవకుండానే క్లీన్‌బౌల్డ్ అయింది. వన్ డౌన్‌లో వచ్చిన సిద్రా అమిన్ (8) దీప్తి శర్మ 5వ ఓవర్లో బౌల్డ్ అయి వెనుదిరిగింది. అరుంధతి ఏడో ఓవర్లో ఒమైమ సోహైల్ (3)ను ఔట్ చేయడంతో పాక్ కష్టాలు రెట్టింపయ్యాయి. శ్రేయాంక పాటిల్ వేసిన పదో ఓవర్లో మునీబా అలీ (17) స్టంపౌట్ అయింది. భారత బౌలర్లు కట్టుదిట్టంగా బంతులు వేయడంతో తొలి పది ఓవర్లలో ఏకంగా 38 డాట్ బాల్స్ నమోదవడం విశేషం. 13వ ఓవర్లో అలియా రియాజ్ (4) కూడా అరుంధతి బౌలింగ్‌లోనే ఎల్బీగా ఔట్ అయి డగౌట్ చేరింది. ఇన్నింగ్స్ ఆఖరి ఓవర్లో నిదాను బౌల్డ్ చేసిన అరుంధతి మూడో వికెట్‌ను సాధించింది.

**భారత్ కూడా నెమ్మదిగానే..**

స్వల్ప లక్ష్యమే అయినప్పటికీ భారత్ వేగంగా పరుగులు రాబట్టలేకపోయింది. స్పిన్‌కు అనుకూలిస్తున్న దుబాయ్ పిచ్‌పై పాక్ తొలి ఓవర్ నుంచే స్పిన్నర్లను దించి భారత్ దూకుడుకు అడ్డుకట్ట వేసింది. 16 బంతులాడిన ఓపెనర్ స్మృతి మంధాన (7) ఐదో ఓవర్లోనే పెవిలియన్ చేరింది. ఆరంభం నుంచే ప్రత్యర్థి బౌలర్లపై విరుచుకుపడే షఫాలీ కూడా డిఫెన్స్‌తో పాటు సింగిల్స్‌కే ప్రాధాన్యమివ్వడంతో ఓవర్‌కు 5 రన్‌రేట్ కూడా నమోదుకాలేదు. 8వ ఓవర్ దాకా భారత్ ఖాతాలో ఒక్క ఫోర్ కూడా రాలేదంటే ఇన్నింగ్స్ ఎంత మందకొడిగా సాగిందో అర్థం చేసుకోవచ్చు. జెమీమా రోడ్రిగ్స్ (28 బంతుల్లో 23) తో కలిసి షఫాలీ రెండో వికెట్‌కు 43 పరుగులు జతచేసినా ఈ ఇద్దరూ సింగిల్స్‌కే పరిమితమయ్యారు. 12వ ఓవర్లో షఫాలీ నిష్క్రమణ తర్వాత క్రీజులోకి వచ్చిన హర్మన్‌ప్రీత్ కూడా ఆచితూచి ఆడింది. 16వ ఓవర్లో రోడ్రిగ్స్ పెవిలియన్ చేరినా దీప్తి శర్మ (7 నాటౌట్) అండతో హర్మన్ టీమ్‌ఇండియాను విజయతీరాలకు చేర్చింది.

**పెరగని నెట్ రన్‌రేట్..**

ఈ మ్యాచ్‌లో భారత్ గెలిచినప్పటికీ పాయింట్ల పట్టికలో మాత్రం పాకిస్థాన్ తర్వాత నాలుగో స్థానంలో ఉంది. తొలి మ్యాచ్‌లో కివీస్ చేతిలో దారుణంగా ఓడటంతో భారత నెట్ రన్‌రేట్ దారుణంగా పడిపోయింది. ఇక పాక్‌తో మ్యాచ్‌లో భాగంగా ఛేదనలో భారత ఇన్నింగ్స్‌లో 5 ఫోర్లే నమోదయ్యాయి. టాపార్డర్ బ్యాటర్లంతా వికెట్ కాపాడుకుంటూ సింగిల్స్‌కే ప్రాధాన్యమివ్వడంతో పాక్‌పై గెలిచినప్పటికీ మన నెట్ రన్‌రేట్ (-1.127) మైనస్‌లోనే ఉంది. పాకిస్థాన్ (o0.555) మూడో స్థానంలో మెరుగ్గా ఉంది. సెమీస్ బెర్తును ఖాయం చేసుకోవాలంటే భారత్ రాబోయే శ్రీలంక, ఆస్ట్రేలియా మ్యాచ్‌లలో భారీ విజయాలు సాధించడం అవసరం. గ్రూప్ దశలో టాప్-2లో

# కుర్రాళ్లు కుమ్మేశారు



**తొలి టీ20లో భారత్ సునాయాస విజయం**

**అర్ష్‌దీప్, వరుణ్ ధాటికి బంగ్లా బెంబేలు**

**హార్దిక్, సూర్య దూకుడు**

గ్వాలియర్ : ఈ ఏడాది పొట్టి ప్రపంచకప్ టైటిల్ గెలిచాక స్వదేశంలో ఆడిన తొలి టీ20 మ్యాచ్‌లో యువ భారత్ దుమ్మురేపింది. తమకంటే అనుభవజ్ఞులైన ఆటగాళ్లతో కూడిన బంగ్లాదేశ్‌ను 7 వికెట్ల తేడాతో చిత్తుచేసింది. మాధవరావు సింధియా నూతన క్రికెట్ స్టేడియంలో ఆదివారం జరిగిన మ్యాచ్‌లో ఆల్‌రౌండ్ ప్రదర్శన కనబరిచి మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో 1-0 ఆధిక్యాన్ని సాధించింది.

'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్', అర్ష్‌దీప్ సింగ్ (3/14), స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి (3/31) ధాటికి బంగ్లా 19.5 ఓవర్లలో 127 పరుగులకే కుప్పకూలింది. మెహిది హసన్ ( 35 నాటౌట్) టాప్ స్కోరర్. ఈ మ్యాచ్‌లో అరంగేట్రం చేసిన మయాంక్ యాదవ్ (1/21) ఆకట్టుకున్నాడు. అనంతరం స్వల్ప ఛేదనను భారత్ 11.5 ఓవర్లలోనే దంచేసింది. హార్దిక్ పాండ్యా (16 బంతుల్లో 39 నాటౌట్, 5 ఫోర్లు, 2 సిక్సర్లు), సూర్యకుమార్(29) ధనాధన్ ఇన్నింగ్స్ ఆడారు. శాంసన్ (29) ఉన్నంతసేపు మెరుపులు మెరిపించాడు.

**అర్ష్‌దీప్, వరుణ్ అదుర్స్**

అర్ష్‌దీప్ మొదటి ఓవర్లోనే లిటన్ దాస్ (4)ను పెవిలియన్‌కు పంపి బంగ్లా వికెట్ల పతనానికి శ్రీకారం చుట్టాడు. తన మరుసటి ఓవర్లో హొసేన్ ఎమొన్ (8)ను క్లీన్‌బౌల్డ్ చేశాడు. వరుణ్ చక్రవర్తి 5వ ఓవర్లో తౌహిద్ హృదయ్ (12) రెండు ఫోర్లు బాదగా శాంతో (27) సిక్సర్ కొట్టి ఇన్నింగ్స్‌ను పునర్నిర్మించే యత్నం చేశారు. కానీ అతడే వేసిన 7వ ఓవర్లో తౌహిద్.. హార్దిక్‌కు క్యాచ్ ఇచ్చాడు. తొలి ఓవరే మెయిడిన్ వేసిన యువ పేస్ సంచలనం మయాంక్ యాదవ్ తన రెండో ఓవర్లో మహ్మదుల్లాను ఔట్ చేసి వికెట్ల ఖాతా తెరిచాడు. శాంతోను వాషింగ్టన్ సుందర్ ఔట్ చేశాడు. ఆ తర్వాత వచ్చినవారిలో మిరాజ్ ఒక్కడే కాస్త దూకుడుగా ఆడటంతో బంగ్లా ఆ మాత్రం స్కోరైనా చేయగలిగింది.

**భారత్ ధనాధన్..**

ఛేదనలోను భారత్ దూకుడుగా ఆరంభించింది. షోరిఫుల్ వేసిన ఇన్నింగ్స్ తొలి ఓవర్లోనే శాంసన్ రెండు బౌండరీలు సాధించాడు. రెండో ఓవర్‌లో మరో ఓపెనర్ అభిషేక్ శర్మ.. 6, 4, 4 తో జోరు చూపించినా దురదృష్టవశాత్తూ రనౌట్ అయ్యాడు. ఈ క్రమంలో సంజూతో జతకలిసిన సూర్య.. బంగ్లా బౌలర్లపై విరుచుకుపడ్డాడు. అరంగేట్రం మ్యాచ్ ఆడుతున్న తెలుగు కుర్రాడు నితీశ్‌రెడ్డి (16 నాటౌట్)తో జతకలిసిన హార్దిక్ పాండ్యా.. ఫోర్లు, సిక్సర్లతో చెలరేగడంతో 49 బంతులు మిగిలుండగానే భారత్ గెలిచింది.



## అమెరికా క్రికెట్‌కు సచిన్ బాసట.. మహర్దశ మొదలైనట్టే

అగ్రరాజ్యం అమెరికా క్రికెట్‌లో వేగంగా అడుగులు వేస్తోంది. ఈ ఏడాది జూన్‌లో టీ20 వరల్డ్ కప్ పోటీలకు ఆతిథ్యమిచ్చిన అమెరికా ఇప్పుడు దేశవాళీ లీగ్ మీద దృష్టి పెడుతోంది. ఈ నేపథ్యంలో అక్కడి యువతరంలో స్ఫూర్తి నింపేందుకు లెజెండరీ క్రికెటర్ సచిన్ టెండూల్కం సిద్ధమయ్యాడు. సుదీర్ఘ కెరీర్‌లో ఎన్ని రికార్డులు బ్రేక్ చేసిన సచిన్ అమెరికా నేషనల్ క్రికెట్ లీగ్‌లో చేరాడు. ఎన్‌సీఎల్ యాజమాన్యంలో సచిన్ భాగం కానున్నాడు.

GHMC
hmda
Growing Global
TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
GHMC, HMDA, DTCP, TS-bpass, Layout, Building Permissions
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

# కొందామా.. ఆగుదామా?

## గోల్డ్ మార్కెట్ ట్రెండ్‌పై నిపుణుల మాటేంటి?



బంగారం ధరలు మళ్లీ పెరుగుతున్నాయి. ప్రస్తుతం మునుపెన్నడూ లేనివిధంగా ఆల్‌టైమ్ హైల్లో గోల్డ్ రేట్లు కదలాడుతుండటం గమనార్హం. 24 క్యారెట్ (99.9 స్వచ్ఛత) 10 గ్రాములు ఏకంగా రూ.78,450గా నమోదైంది. నిజానికి గతకొద్ది రోజులుగా పుత్తడి విలువ నిత్యం ఎంతో కొంత పెరుగుతూనే ఉన్నది. ఈ క్రమంలోనే చాలామందికి ముఖ్యంగా సగటు మధ్యతరగతి వర్గానికి పసిడి కొనుగోళ్లపై ఎటూ తేల్చుకోలేని సందిగ్ధతే ఏర్పడింది. కొందామా.. ఆగుదామా? అనేది తెలియక ఒకింత గందరగోళంలోనే కొనుగోలుదారులున్నారు. మరి.. గోల్డ్ మార్కెట్ ట్రెండ్‌పై నిపుణుల మాటేంటి? ఈ పండుగ సీజన్‌లో ధరలు మరింత పెరిగేలానే ఉన్నాయని మెజారిటీ ఎక్స్‌పర్ట్స్ అంచనా వేస్తున్నారు. నవరాత్రులు, దసరా, దీపావళి, క్రిస్మస్, న్యూ ఇయర్, సంక్రాంతి ఇలా వరుసగా పండుగలున్న నేపథ్యంలో మార్కెట్‌లో డిమాండ్ ఎక్కువగానే ఉంటుందని అభిప్రాయపడుతున్నారు. పైగా ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు, గ్లోబల్ మార్కెట్‌లో ఎగబాకుతున్న ముడి చమురు ధరలు, దేశ-విదేశీ స్టాక్ మార్కెట్ల పతనం వంటివి ఇన్వెస్టర్లను సహజంగానే గోల్డ్‌వైపు తిప్పుతున్నాయి. బంగారాన్ని రక్షణాత్మక పెట్టుబడిగా చూస్తుండటంతో ఇన్వెస్టర్ల నుంచి పెరిగే డిమాండ్ కూడా మార్కెట్‌లో ధరలను పరుగులు పెట్టిస్తుందని అంటున్నారు. దీంతో మరో 3-4 నెలలదాకా గోల్డ్ రేట్లు తగ్గకపోవచ్చనే అంచనాలే కనిపిస్తున్నాయి.

### కరెక్షన్ ఎప్పుడు?

గోల్డ్ మార్కెట్‌లో కరెక్షన్ ఎప్పుడన్నదానికి పశ్చిమాసియాలో ఉద్రిక్తకర వాతావరణం చల్లబడాలని, స్టాక్ మార్కెట్లు తిరిగి లాభాల బాట పట్టాలని, అప్పుడే బంగారం ధరలు దిగివచ్చే వీలుందన్న సమాధానాలు వినిపిస్తున్నాయి. ఇప్పుడున్న ధరల్లో 5 నుంచి 7 శాతం మేర తగ్గవచ్చని చెప్తున్నారు. మొత్తానికి మదుపరులు తిరిగి తమ పెట్టుబడులను స్టాక్స్, బాండ్లవైపు మళ్లిస్తేనే గోల్డ్ రష్ తగ్గుతుందని అంటున్నారు. దీంతో ఇప్పట్లో బంగారం కొనుగోళ్ల జోలికి పెద్దగా వెళ్లకపోవడమే లాభదాయకమన్న రీతిలో నిపుణుల స్పందన ఉంటున్నది. అయితే స్వల్ప కాలానికి చూస్తే ధరలు పెరిగే అవకాశాలే ఎక్కువగా ఉన్నందున ఇప్పుడు కొని కొద్ది రోజుల తర్వాత అమ్ముకోవచ్చని కూడా సూచిస్తున్నారు. కానీ మార్కెట్ ట్రెండ్‌కు లోబడి రిస్క్‌ను ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరిస్తున్నారు.




# మరో నాలుగు సంస్థలకు నవరత్న హోదా

న్యూఢిల్లీ: భారత ప్రభుత్వం మరో నాలుగు ప్రభుత్వ రంగ సంస్థలకు నవరత్న హోదా ప్రకటించింది. ప్రభుత్వ రంగ విద్యుదుత్పత్తి సంస్థలైన నేషనల్ హైడ్రాలిక్ పవర్ కార్పొరేషన్ (ఎన్‌హెచ్‌పీసీ), ఎస్‌జేవీఎన్ (సట్లజ్ జల విద్యుత్ నిగమ్)లకు నవరత్న హోదా దక్కింది. అలాగే, సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(ఎస్ఈసీఐ), రైల్‌టెల్‌కు సైతం నవరత్న హోదా లభించింది. "ప్రభుత్వరంగ సంస్థల విభాగం ఆగస్ట్ 30న ఎన్‌హెచ్‌పీసీని నవరత్న కంపెనీగా ప్రకటించింది. ఇది నిర్వహణ, ఆర్థిక పరంగా స్వయంప్రతిపత్తిని తీసుకొస్తుంది"అని ఎన్‌హెచ్‌పీసీ తెలిపింది. కంపెనీకి ఇది చరిత్రాత్మకమని ఎన్‌హెచ్‌పీసీ సీఎండీ ఆర్‌కే చౌదరి అభివర్ణించారు.కంపెనీ ఆర్థిక, నిర్వహణ సామర్థ్యాలకు గుర్తింపు అని పేర్కొన్నారు. ఈ హోదాతో వేగంగా నిర్ణయాలు తీసుకునే అవకాశం లభిస్తుందన్నారు. ఇప్పటి వరకు ఎన్‌హెచ్‌పీసీ మినీరత్న కేటగిరీ-1 కంపెనీగా ఉంది. ఎస్‌జేవీఎన్ సైతం మినీతర్న కేటగిరీ %-%1గా ఉండడం గమనార్హం.

# టాటా.. గుడ్‌బై.. విస్తారా ఇక కనుమరుగు..

**నవంబర్ 12 నుంచి ఎయిరిండియాలో విలీనం**

**సెప్టెంబర్ 3 నుంచి బుకింగ్స్ నిలిపివేత**

**ఎస్ఐఏ రూ. 2,058 కోట్ల ఎఫ్‌డీఐకి గ్రీన్ సిగ్నల్ ..**




న్యూఢిల్లీ: పదేళ్లుగా కార్యకలాపాలు సాగిస్తున్న విమానయాన సంస్థ విస్తారా ఇక కనుమరుగు కానుంది. నవంబర్ 12 నుంచి టాటా గ్రూప్‌లో భాగమైన మరో సంస్థ ఎయిరిండియాలో విలీనం కానుంది. విస్తారా సేవల నిలిపివేతకు నవంబర్ 11 ఆఖరు తేదీగా నిర్ణయించారు. నవంబర్ 12 నుంచి సంస్థ విమానాలు, సిబ్బంది ఎయిరిండియాకు బదిలీ అవుతారని కంపెనీ సీఈవో, ఎండీ క్యాంప్‌బెల్ విల్సన్ తెలిపారు. నవంబర్ 12 లేదా ఆ తర్వాత చేసే ప్రయాణాలకు సంబంధించి సెప్టెంబర్ 3 నుంచి బుకింగ్స్ నిలిచిపోతాయని విస్తారా ఒక ప్రకటనలో తెలిపింది. ఆ తర్వాత నుంచి తమ వెబ్‌సైట్లో బుకింగ్స్ అన్నీ ఎయిరిండియా సైటుకు రీడైరెక్ట్ అవుతాయని పేర్కొంది. నవంబర్ 12 తర్వాత ప్రయాణాలకు బుక్ చేసుకున్నవారి ఫ్లయిట్ నంబర్లను సెప్టెంబర్‌లో దశలవారీగా ఆటోమేటిక్‌గా ఎయిరిండియాకు మారుస్తారు. కస్టమర్లకు ఆ వివరాలు తెలియజేస్తారు. మరింత విస్తృత నెట్‌వర్క్, విమానాలతో మెరుగైన ప్రయాణ అనుభూతిని అందించేందుకు ఈ విలీనం తోడ్పడగలదని విస్తారా సీఈవో వినోద్ కణ్ణన్ తెలిపారు. విలీన డీల్‌లో భాగంగా ఎయిరిండియాలో రూ. 2,058.50 కోట్ల మేర సింగపూర్ ఎయిర్‌లైన్స్ విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (ఎఫ్‌డీఐ) పెట్టే ప్రతిపాదనకు శుక్రవారం కేంద్ర ప్రభుత్వం ఆమోదముద్ర వేసింది. దీనితో విలీనానికి మార్గం సుగమమైందని, ఈ ఏడాది ఆఖరు నాటికి ప్రక్రియ పూర్తి కావచ్చని సింగపూర్ ఎయిర్‌లైన్స్ తెలిపింది. విలీనానంతరం ఎయిరిండియాలో సింగపూర్ ఎయిర్‌లైన్స్‌కి 25.1 శాతం వాటా లభిస్తుంది. ఫిట్‌మెంట్ ప్రక్రియ ప్రారంభం.. ఎయిరిండియా, విస్తారా విలీన ప్రక్రియపై ప్యాసింజర్లకు స్పష్టతనిచ్చేందుకు ఇప్పటికే ఎఫ్ఏక్యూలను (సందేహాలు, సమాధానాలు) సిద్ధం చేశారు. అలాగే ఫిట్‌మెంట్ ప్రక్రియను కూడా ప్రారంభించారు. టాటా గ్రూప్, సింగపూర్ ఎయిర్‌లైన్స్ జాయింట్ వెంచర్‌గా విస్తారా 2015 జనవరిలో కార్యకలాపాలు ప్రారంభించింది. విస్తారాకు 70 విమానాలు ఉండగా, 50 పైచిలుకు గమ్యస్థానాలకు సర్వీసులు నిర్వహిస్తోంది. ఎయిరిండియాలో కంపెనీ విలీనాన్ని 2022 నవంబర్‌లో ప్రకటించారు. 2023 సెప్టెంబర్‌లో ఈ డీల్‌కు కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) ఆమోదం తెలిపింది. నష్టాల్లోనే కొనసాగుతున్న ఎయిరిండియా, విస్తారాలో 23,000 మంది పైగా ఉద్యోగులు ఉన్నారు. ప్రస్తుతం ఎయిరిండియా గ్రూప్ గొడుగు కింద ఎయిరిండియా, ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్, ఏఐఎక్స్ కనెక్ట్ (గతంలో ఎయిర్‌ఏషియా ఇండియా) కార్యకలాపాలు సాగిస్తున్నాయి.



# మహేశ్వరంలో అంగరంగవైభవంగా దేవి నవరాత్రులు

**అన్నదాన కార్యక్రమం నిర్వహించిన మోదిని ప్రబులింగం కుటుంబ సభ్యులు**



**మహేశ్వరం ప్రతినిధి(క్రైమ్ మిర్రర్ ):** మహేశ్వరం శ్రీ శివగంగ రాజరాజేశ్వరి దేవి నవ రాత్రుల సందర్భంగా 4వ రోజు అన్నపూర్ణ దేవి రూపంలో భక్తులకు దర్శనం ఇచ్చిన సందర్భంగా శ్రీ శివగంగ రాజరాజేశ్వరీ ఆలయ ప్రాంగణంలో మోదీని ప్రభు లింగం,మోదీని కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అన్నప్రసాద వితరణ దాతలు మోదీని ప్రభు లింగం కుటుంబసభ్యులు , శ్రీ శివగంగ రాజరాజేశ్వరీ ఆలయ చేర్మెన్ అల్లే కుమార్ పలువురు ప్రజాప్రతినిధులు నాయకులు భక్తులు పాల్గొన్నారు.

# శివరామ ఆలయం అభివృద్ధి చేస్తా: ఎంఎల్ఏ రాజగోపాల్ రెడ్డి

**చండిహోమం కు ఆహ్వానం**



**మునుగోడు క్రైమ్ మిర్రర్:** మునుగొడు మండల కేంద్రంలోని శ్రీ శ్రీ శ్రీ ప్రాచీన శివరామ ఆలయంలో నిర్వహిస్తున్నటువంటి దుర్గాదేవి నవరాత్రోత్సవములలో భాగంగా సోమవారం రోజు శ్రీ మహాచండి దేవి స్వరూపం సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఉదయం 10.30 నిమిషములకు నిర్వహించే మహా చండీ హోమం పూజా కార్యక్రమానికి హాజరు కావాలని కోరుతూ ఎంఎల్ఏ క్యాంప్ కార్యాలయంలో శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని అర్చకులు ,ఆలయ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు... ఈ సందర్భంగా ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ..మునుగోడులో శివాలయాన్ని అభివృద్ధి చేస్తామన్నారు.త్వరలో సంబంధించిన మాస్టర్ ప్లాన్ నమూనాను తయారు చేయిస్తమనీ హామీ ఇచ్చారు.ఆలయ కమిటీ,సభ్యులు ,అర్చకులు పాల్గొన్నారు.

# పండుగలకు జోరుగా టూ వీలర్ల అమ్మకాలు

న్యూఢిల్లీ: గ్రామీణ డిమాండ్ తిరిగి బలంగా పుంజుకోవడం, రుతుపవనాల పునరుద్ధరణ కారణంగా రాబోయే పండుగ సీజన్‌లో ద్విచక్ర వాహనాల విక్రయాలు పెద్ద ఎత్తున జరుగుతాయని టీవీఎస్ మోటార్ కంపెనీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్, కమ్యూటర్ బిజినెస్ హెడ్ అనిరుద్ధ హల్దార్ తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో స్కూటర్లకు ఆదరణ పెరగడం ద్విచక్ర వాహన పరిశ్రమ వృద్ధిని నడిపిస్తోందని అన్నారు. మొత్తం ద్విచక్ర వాహన పరిశ్రమలో స్కూటర్ల విభాగం వాటా ప్రస్తుతం 32 శాతం ఉందని, ఇది మరింత వృద్ధి చెందుతుందని ఆయన చెప్పారు. టెక్నాలజీ కారణంగా స్కూటర్లు మెరుగైన మైలేజీ ఇవ్వడం కూడా కస్టమర్ల ఆసక్తికి కారణమైందని వివరించారు. అదనంగా స్థలం, సౌకర్యం, సౌలభ్యం ఉండడం కలిసి వచ్చే అంశమని అన్నారు. మారుమూల ప్రాంతాల్లోనూ రోడ్లు మెరుగవడం కూడా స్కూటర్ల వినియోగం పెరిగేందుకు దోహదం చేసిందని చెప్పారు. అటు కుటుంబ సభ్యులు సైతం సౌకర్యంగా నడపవచ్చని అన్నారు.

**గ్రామీణ ప్రాంతాల డిమాండ్..**

ఈ ఆర్థిక సంవత్సరం మొదటి కొన్ని నెలల్లో టూ వీలర్స్ పరిశ్రమలో 13 శాతం వృద్ధిని చూశామని అనిరుద్ధ హల్దార్ తెలిపారు. 'ఇది ఇటీవలి సంవత్సరాలలో మనం చూసిన దానికంటే ఎక్కువ. ఈమధ్య గ్రామీణ ప్రాంతాల డిమాండ్ పట్టణ ప్రాంతాలను మించిపోవడం మరింత సంతోషకరమైన విషయం. గ్రామీణ డిమాండ్ పట్టణ డిమాండ్‌ను అధిగమించడం ప్రారంభించినప్పుడు ఇది మొత్తం ద్విచక్ర వాహన



పరిశ్రమకు చాలా మంచి సంకేతం. పండుగల సీజన్‌లో మొత్తం ద్విచక్ర వాహన పరిశ్రమ ప్రస్తుత వృద్ధి రేటును అధిగమిస్తుందని విశ్వసిస్తున్నాం. పరిశ్రమను మించిన వృద్ధిని టీవీఎస్ నమోదు చేస్తుందని నమ్మకంగా ఉంది' అని హల్దార్ చెప్పారు.

## దసరాకు టీజర్

రామ్‌చరణ్ 'గేమ్ చేంజర్' చిత్రం డిసెంబర్‌లో ప్రేక్షకుల ముందుకురాబోతున్న విషయం తెలిసిందే. శంకర్ దర్శకత్వంలో దిల్‌రాజు రూపొందించిన ఈ సినిమాపై దేశవ్యాప్తంగా భారీ అంచనాలున్నాయి. ప్రచార పర్వంలో భాగంగా ఇటీవలే రెండో పాటను విడుదల చేశారు. ఇప్పటికే విడుదల చేసిన ప్రచార చిత్రాలకు అద్భుతమైన స్పందన లభించడంతో టీజర్ కోసం అభిమానులు ఆతృతగా ఎదురుచూస్తున్నారు. ఈ నెలలోనే టీజర్‌ను రిలీజ్ చేస్తామని నిర్మాత దిల్‌రాజు కన్‌ఫర్మ్ చేశారు. తాజా సమాచారం ప్రకారం దసరా సందర్భంగా ఈ నెల 12న టీజర్‌ను విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిసింది. రాజకీయ, సామాజికాంశాలను చర్చిస్తూ తనదైన శైలిలో దర్శకుడు శంకర్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. కియారా అద్వాణీ, అంజలి కథానాయికలుగా నటిస్తున్న ఈ చిత్రంలో శ్రీకాంత్, ఎస్.జె.సూర్య, సముద్రఖనికీలక పాత్రలను పోషిస్తున్నారు.





## వేట్టయాన్ యాక్షన్ హంగామా

సూపర్‌స్టార్ రజనీకాంత్ నటించిన తాజా చిత్రం 'వేట్టయాన్-ది హంటర్' ట్రైలర్ బుధవారం విడుదలైంది. ఈ సినిమాలో రజనీకాంత్ ఎన్‌కౌంటర్ స్పెషలిస్ట్‌గా కనిపించనున్నారు. 'జై భీమ్' ఫేమ్ టీజే జ్ఞానవేల్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం దసరా సందర్భంగా ఈ నెల 10 ప్రేక్షకుల ముందుకురానుంది. ట్రైలర్ ఆద్యంతం యాక్షన్ అంశాలతో సాగింది. 'క్రైమ్ క్యాన్సర్‌లాంటిది. దానిని పెరగనివ్వకూడదు' 'నన్ను ఏ పోస్టులో తిప్పి కొట్టినా నేను మాత్రం పోలీస్ వాడినే సార్. నా నుంచి వాడిని కాపాడటం ఎవరి వల్లా కాదు' అంటూ రజనీకాంత్ చెప్పిన డైలాగ్స్ హైలైట్‌గా నిలిచాయి. ట్రైలర్‌లో అమితాబ్‌బచ్చన్, రానా, ఫహాద్ ఫాజిల్ పాత్రలను పరిచయం చేసిన తీరు, వారు చెప్పిన డైలాగ్స్ ఆకట్టుకునేలా ఉన్నాయి. రజనీకాంత్ తనదైన ట్కస్టైల్, మేనరిజమ్స్‌తో మెప్పించారు. పోలీస్ వ్యవస్థకు, సంఘ విద్రోహక శక్తులకు మధ్య జరిగే పోరు నేపథ్యంలో సినిమాను తెరకెక్కించారని ట్రైలర్‌ను చూస్తే అర్థమవుతున్నది. లైకా ప్రొడక్షన్స్ పతాకంపై సుభాస్కరన్ నిర్మించిన ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ సంగీతాన్నందించారు.

## ఆ వార్తల్లో నిజం లేదు!



'యానిమల్' చిత్రంతో ఓవర్‌నైట్‌లో స్టార్‌డమ్‌ను సంపాదించుకుంది కథానాయిక త్రిప్తి డిమ్రి. ప్రస్తుతం ఈ భామ వరుస సినిమాలతో బిజీగా ఉంది. తాజాగా ఆమె ఓ వివాదంలో చిక్కుకుంది. వివరాల్లోకి వెళితే..ఇటీవల జైపూర్‌లో మహిళా పారిశ్రామిక వేత్తలు ఓ సదస్సును నిర్వహించారు. దీనికి పలువురు బాలీవుడ్ స్టార్స్‌ను కూడా ఆహ్వానించారు. వారిలో త్రిప్తి డిమ్రి కూడా ఉంది. ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి నిర్వాహకులు ఆమెకు ఐదు లక్షల రూపాయలను అందించారని తెలిసింది. అయితే తన తాజా చిత్రం 'విక్కీ విద్య కా వోవాలా వీడియో' ప్రమోషన్‌లో బిజీగా ఉండటం వల్ల త్రిప్తి డిమ్రి మహిళా పారిశ్రామికవేత్తల సదస్సుకు హాజరుకాలేక పోయింది. దీంతో నిర్వాహకులు ఆమె వ్యహహార శైలిని తప్పుబడుతూ, ఈవెంట్‌లో ఏర్పాటు చేసిన ఆమె పోస్టర్లను ధ్వంసం చేశారు. ఈ వీడియోలు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారాయి. ఈ వ్యవహారంపై త్రిప్తి డిమ్రి వ్యక్తిగత టీమ్ స్పష్టత నిచ్చింది. జైపూర్ ఈవెంట్‌లో పాల్గొనడానికి త్రిప్తి డబ్బులు తీసుకుందనే వార్తలు పూర్తి అవాస్తవమని, సినిమా ప్రమోషన్‌లో బిజీగా ఉండటం వల్లే అక్కడకు వెళ్లలేకపోయిందని వివరణ ఇచ్చారు. 'వృత్తిపరంగా త్రిప్తి చాలా బాధ్యతాయుతంగా వ్యవహరిస్తుంది. ప్రైవేట్ ఈవెంట్స్‌కు కూడా ఆమె డబ్బులు తీసుకోదు. దయచేసి ఈ పుకార్లకు ఫుల్‌స్టాప్ పెట్టండి' అని ఆమె టీమ్ స్పష్టం చేసింది.

## అనుష్క వెడ్డింగ్‌కు వేళాయె.. క్రేజీ వార్తలో నిజమెంత..?



అక్కినేని నాగార్జున నటించిన సూపర్ సినిమాతో సిల్వర్ స్ర్కీన్‌పై మెరిసింది మంగళూరు భామ అనుష్కా శెట్టి (%ూాఅబంష్ట్రస్ఖు ాష్ట్రవ్ఎ%). ఆ తర్వాత తెలుగు, తమిళ భాషల్లో స్టార్ హీరోలతో కలిసి నటిస్తూ వన్ ఆఫ్ ది లీడింగ్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగింది. ఓ వైపు గ్లామరస్ పాత్రలు చేస్తూనే మరోవైపు నటనకు ప్రాధాన్యమున్న రోల్స్ చేస్తూ టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలిచింది. అరుంధతి సినిమాతో బాక్సాఫీస్‌ను షేక్ చేసిన ఈ భామ బాహుబలి ఫ్రాంఛైజీతో గ్లోబల్ స్టార్ డమ్ సంపాదించుకుంది. బాహుబలి తర్వాత సినిమాలు తగ్గించిన స్వీటీ మరి పెండ్లి పీటలెక్కేదెప్పుడంటూ సోషల్ మీడియాలో చాలా కాలంగా చర్చ నడుస్తుందని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. తాజాగా దీనికి సంబంధించిన వార్తే నెట్టింట రౌండప్ చేస్తోంది. ఈ భామ త్వరలోనే ఇక ప్రొఫెషనల్ లైఫ్‌కు బ్రేక్ ఇచ్చి వైవాహిక జీవితంలోకి అడుగుపెట్టేందుకు రెడీ అవుతుందట. తాజా టాక్ ప్రకారం అనుష్క దుబాయ్‌కు చెందిన వ్యాపారవేత్తతో ఏడడుగులు వేయనుందట.అనుష్క కుటుంబసభ్యులు ఈ సంబంధాన్ని కుదిర్చారని, తల్లిదండ్రుల పెండ్లి (%ఔవసఎఅఅస్త్ర%) ప్రతిపాదనకు అనుష్క గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసిందని వార్తలు వస్తున్నాయి. మరి ఈ వార్తలు కేవలం గాసిప్‌లాగే మిగిలిపోతాయా..? లేదంటే అధికారిక ప్రకటన ఏమైనా వస్తుందా..? అని చూడాలంటున్నారు సినీ జనాలు.గతేడాది మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చింది అనుష్క. నవీన్ పొలిశెట్టి హీరోగా నటించిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేకపోయింది. ఈ భామ తెలుగులో %+ఘ్టుఘ్అ% , మలయాళంలో కథనార్ సినిమాలో నటిస్తోంది.



## నాని సరసన శ్రీనిధి

నాని కథానాయకుడిగా శైలేష్ కొలను దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'హిట్: ది థర్డ్ కేస్'. ప్రశాంతి తిపిర్నేని నిర్మాత. ప్రస్తుతం వైజాగ్‌లో చిత్రీకరణ జరుగుతున్నది. ఈ సినిమాలో నాని సరసన 'కేజీఎఫ్' ఫేమ్ శ్రీనిధి శెట్టి కథానాయికగా నటిస్తున్నది. కథానుగుణంగా ఆమె పాత్రకు చాలా ప్రాధాన్యత ఉంటుందని, వైజాగ్ షెడ్యూల్‌లో శ్రీనిధి శెట్టి పాల్గొంటున్నదని చిత్ర బృందం పేర్కొంది. నాయకానాయికలపై కీలక ఘట్టాలను చిత్రీకరిస్తున్నామని, పోలీస్ ఆఫీసర్‌గా నాని పవర్‌ఫుల్ పాత్రలో కనిపిస్తారని చిత్ర బృందం పేర్కొంది. 2025 మే 1న ఈ చిత్రం విడుదలకానుంది. ఈ చిత్రానికి సంగీతం: మిక్కీ జే మేయర్, రచన-దర్శకత్వం: శైలేష్ కొలను.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Sreenu and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.